### హిందూ ఫోబియాపై బిల్లు

హిందువులపై విద్వేషపూరిత దాడులు పెరుగుతున్న నేపథ్యంలో హిందూ ఫోబియాను అధికారికంగా గుర్తిస్తూ ఓ బిల్లును అమెరికాలోని జార్జియా స్టేట్ ప్రవేశ పెట్టింది. దీంతో హిందూ ఫోబియాను గుర్తించిన తొలి అమెరికా రాష్ట్రంగా జార్జియా నిలిచింది. ఈ బిల్లుకు ఆమోదం లభించి చట్టంగా మారితే జార్జియా పీనల్ కోడ్‌ను సవరిస్తారు. అనంతరం దర్యాప్తు సంస్థలు హిందూ ఫోబియా, హిందువుల పట్ల వివక్ష, విద్వేషపూరిత నేరాలపై చర్యలు చేపట్టడానికి వీలవుతుంది. జార్జియా జనరల్ అసెంబ్లీలో ఏప్రిల్ 4న ప్రవేశ పెట్టిన ఈ బిల్లుకు స్పాన్సర్లుగా డెమోక్రాట్లు, రిపబ్లికన్లు ఉన్నారు.

# భవిష్యత్తును ‘మేనేజ్’ చేసుకుందాం ఇలా!

**మేనేజ్‌మెంట్ ఈ పదం అర్థం గురించి ఆలోచిస్తే సాధారణంగా సంస్థ ఫౌండర్స్, లేదా సంస్థ నిర్వహించే వారికి వాడుతారు. కానీ దీనికి ఇంకో అర్థం కూడా ఉంది. మేనేజ్‌మెంట్ అంటే సంస్థ వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ, అన్ని టీమ్స్, టీం సభ్యుల మధ్య సమన్వయంతో కృషి చేస్తూ సంస్థ లక్ష్యాలను సాధించడం. డెసిషన్ మేకింగ్, అలాగే పోటీ వాతావరణంలో మార్పులకు తగిన విధంగా స్పందించడం కూడా.**



**మేనేజర్ రోల్**

- మేనేజర్ సంస్థ లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన వనరులను అంటే మనుషులు, సమయం, బడ్జెట్లు ప్లాన్ చేయడం, నిర్వహించడం, నాయకత్వం వహించడం, నియంత్రించడంలో ప్రధాన పాత్ర పోషిస్తారు. వారు టార్గెట్ సెట్టింగ్ చేసి, పనులను అప్పగించి, సమస్యలను పరిష్కరించి, పని తీరు పర్యవేక్షించి, టీం అభివృద్ధికి సహకరిస్తుంటారు. ఈ ప్రక్రియలో టీం సంస్థ వ్యూహానికి అనుగుణంగా పనిచేసేలా చూసుకోవాలి. మేనేజర్ ప్రతి టీంలో డిపార్ట్‌మెంట్‌లో కూడా ఉంటారు. హోదా పేరులో మార్పు ఉన్నా ప్రతి చోటా, ప్రతి పనిలో మేనేజ్‌మెంట్ ఉంటుంది.
- ఒక వ్యక్తి అలాంటి హోదాలోకి రావాలంటే అది ప్రయత్నం, అనుభవంతో సాధించవచ్చు. నాయకత్వ లక్షణాలను ప్రదర్శిస్తూ మంచి కమ్యూనికేషన్, ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్‌తో ఉన్నతాధికారుల విశ్వాసాన్ని గెలవాలి. సంబంధిత విద్యార్హతలు లేదా శిక్షణ తీసుకోవాలి.

**మేనేజ్‌మెంట్ కెరీర్ మీకు సరైనదా?**

- మిమ్మల్ని మీరు ఇలా ప్రశ్నించుకోండి.
- ఏదైనా పని/ ప్రాజెక్ట్‌ని బాధ్యతగా తీసుకొని, టీంని సమకూర్చుకొని, నాయకత్వం వహించడం ఆనందంగా అనిపిస్తుందా?
- టైం తక్కువగా ఉంది, ఒత్తిడిలో ఉన్నప్పుడు కూడా శాంతంగా ఉండి నిర్ణయాలు తీసుకోగలరా?
- సమస్యలను పరిష్కరించడం, సమర్థవంతంగా ఆలోచించడం చేయగలరా?
- ఇతరులతో స్పష్టంగా, సమర్థవంతంగా కమ్యూనికేట్ చేయగలరా?
- ఇతరులను మోటివేట్ చేసి వారితో పని చేయించగలరా?
- అనుభవాల నుంచి నేర్చుకొని, మీ పని పట్ల ఇతరులు ఇచ్చిన ఫీడ్‌బ్యాక్‌ని తీసుకొని వర్క్‌ని మెరుగుపరచుకోగలరా?
- ఒక పని/ ప్రాజెక్ట్ కి సంబంధించిన టార్గెట్ సెట్టింగ్, లాంగ్‌టర్మ్ విజన్/ వర్క్ అ లోకేషన్ మీ గ్రూప్‌నకు చెప్పి చేయించగలరా?
- ఒక పనిని పూర్తిచేయడంలో టైం, ఉన్న రిసోర్సెస్‌ని వేస్ట్ చేయకుండా పూర్తిగా నిర్వహించగలరా?
- టీం ఫెయిల్యూర్‌ని అంగీకరించి మళ్లీ నిలదొక్కుకునే ధైర్యం కలవారా?
- అన్ని మీరే చేయాలని కాకుండా, టీం పై నమ్మకంతో వారికి పనులను అప్పగిస్తూ, వారి పనితనాన్ని గమనిస్తూ ఎఫెక్టివ్, ఎఫిషియంట్‌గా పనులు నిర్వహించగలరా?
- మార్పులను అడాప్ట్ చేసుకొని, ఫ్యూచరిస్టిక్‌గా ఆలోంచించగలరా?
- పై వాటిలో 4 కంటే తక్కువ ఉంటే ఇది మీ చాయిస్ కాకపోవచ్చు. అదే 5 కంటే ఎక్కువ ఉంటే తగిన అనుభవం, శిక్షణతో మీరు అభివృద్ధి సాధించగలరు.
- అలోచించి కెరీర్‌ని అలాగే ఇంటర్‌లో సబ్జెక్టులని ఎంచుకోండి. ఇంకా క్లారిటీ లేదంటే సైకోమెట్రిక్ టెస్ట్ కోసం ఈ QR కోడ్‌ను స్కాన్ చేయండి.

**ఉద్యోగావకాశాలు**

- మేనేజ్‌మెంట్ గ్రాడ్యుయేట్లు సాధారణంగా వ్యాపార కార్యకలాపాలకు సంబంధించిన ప్లానింగ్, ఆర్గనైజింగ్, మానిటరింగ్ చేస్తారు. వీరి బాధ్యతల్లో డేటాను విశ్లేషించడం, విధానాలను మెరుగుపరచడం, బృందాలను నిర్వహించడం, వ్యూహాలను అభివృద్ధి చేయడం, సంస్థ లక్ష్యాలను సమర్థవంతంగా సాధించడంలో సహాయపడటం ఉంటాయి.
- బ్యాంకింగ్ & ఇన్సూరెన్స్, హ్యూమన్ రిసోర్సెస్, కన్సల్టింగ్, ఎయిర్ ట్రావెల్ మేనేజ్‌మెంట్, కంప్యూటర్ అప్లికేషన్స్, ఫైనాన్స్, ఫారిన్ ట్రేడ్ మార్కెటింగ్, అకౌంటింగ్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్, రిటైల్ మేనేజ్‌మెంట్, ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్, హెల్త్‌కేర్ వంటి విభిన్న రంగాల్లో ఉద్యోగావకాశాలు ఉన్నాయి. ఇక్కడ మనం కొన్ని అవకాశాల గురించి తెలుసుకుందాం.

**మార్కెటింగ్ లేదా సేల్స్:** మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ అవసరం. మార్కెట్ విశ్లేషణ, పరిశోధన లేదా మార్కెటింగ్ ప్రణాళిక వేయడం, మార్కెట్‌లో అస్థిరతను, క్లయింట్ లేదా కొనుగోలుదారుల అవసరాన్ని అర్థం చేసుకోగలగడం ఈ ఉద్యోగానికి అవసరం.

**అడ్వర్టయిజింగ్ & పీఆర్:** ప్రతి వ్యాపారానికి ప్రకటనలు, పీఆర్ నిర్వహణ ఆవశ్యకత ఉంటుంది. మార్కెటింగ్ టీమ్స్‌తో కలిసి పని చేయాలి. వారికి అనుగుణంగా అడ్వర్టయిజింగ్ క్యాంపెయిన్ రచించాలి. కస్టమర్ రిలేషన్ మేనేజర్లు, పబ్లిక్ రిలేషన్స్ సిబ్బంది, పీఆర్ రచయితలు, కాపీ రైటర్లుగా ఉద్యోగాలు పొందవచ్చు.

**హ్యూమన్ రిసోర్సెస్/ మానవ వనరులు:** సంస్థకు సరైన వ్యక్తులను ఎంచుకోవడం హెచ్‌ఆర్ పాత్ర కీలకం. పీపుల్ స్కిల్స్ ఉన్నవారు ఈ పదవిలో రాణించగలరు.

**ఆర్థిక విశ్లేషకుడు:** ఒక సంస్థకు కొత్త అవకాశాలను గుర్తించడానికి, వ్యాపార నిర్ణయాలు తీసుకోవడానికి, క్లిష్టమైన విశ్లేషణ నైపుణ్యాలను ఉపయోగించి యాజమాన్యానికి సలహాలు ఇస్తారు. ఫైనాన్షియల్ అనలిస్ట్ కావడానికి, సాధారణ బీబీఏ డిగ్రీ లేదా ఫైనాన్స్ స్పెషలైజేషన్‌తో బీబీఏ డిగ్రీ చదవవచ్చు. గణితం లేదా ఫైనాన్స్ సంబంధిత డిగ్రీ , ఎంబీఏ కూడా సహాయపడుతుంది.

**ఆపరేషన్స్ నిర్వహణ:** మంచి ఫలితాల కోసం వ్యాపార కార్యకలాపాలన్నీ సమన్వయం చేయడం వీరి పని. ఆపరేషన్స్ మేనేజర్, బిజినెస్ కన్సల్టెంట్, బిజినెస్ అనలిస్ట్ వంటి అవకాశాలు ఉన్నాయి.

**ఇతర అవకాశాలు:** సొంత వ్యాపారం లేదా కుటుంబ వ్యాపారం, విద్యారంగంలో బాధ్యతలు నిర్వహించవచ్చు. హయ్యర్ ఎడ్యుకేషన్ చేయవచ్చు. సివిల్ సర్వీసెస్ వైపు ప్రయత్నించవచ్చు.

**ఎంట్రన్స్ పరీక్షకు ఎలా చదవాలి?**

- వొకాబులరీ, గ్రామర్, ప్యాసేజ్ బేస్డ్ జంబుల్డ్ సెంటెన్స్, రీడింగ్ కాంప్రహెన్షన్, పేరా కంప్లీషన్ వంటి వాటి నుంచి ఎంట్రన్స్ పరీక్షల్లో ప్రశ్నలు వస్తాయి. పదాల అర్థాలను నేర్చుకోవడంతో పాటు వాటిని ఉపయోగించడమూ నేర్చుకోవాలి. గ్రామర్ రూల్స్‌పై పట్టు అవసరం. పుస్తక పఠనం ద్వారా రీడింగ్ స్కిల్స్ ఇంప్రూవ్ చేసుకోవాలి.
- క్వాంటిటేటివ్‌లో బాగా సాధన చేయాలి. కాన్సెప్ట్ క్లారిటీ అవసరం. హై స్కూల్‌లో చదివిన మ్యాథమెటిక్స్ టాపిక్స్ నుంచి ఇంటర్‌లో చదివే వాటి వరకు వివిధ పరీక్షల్లో టాపిక్స్/ డిఫికల్టీ లెవల్స్ ఉంటాయి.




- క్రిటికల్ థింకింగ్‌ని అలవర్చుకోవాలి. అనలిటికల్ రీజనింగ్ ప్రశ్నలు, పజిల్స్ ప్రాక్టీస్ చేయాలి. జనరల్ అవేర్నెస్‌కు సంబంధించిన ప్రశ్నలు కూడా కొన్ని పరీక్షల్లో అడుగుతారు.
- రిటన్ టెస్ట్ క్వాలిఫై అయిన తరువాత ఇంటర్వ్యూలకు పిలిచేవి కొన్ని ఉంటాయి. కాబట్టి కమ్యూనికేషన్ స్కిల్స్ డెవలప్ చేసుకోవాలి.
- కొన్ని కాలేజీల్లో 10, 12వ తరగతి మార్కులను ఫైనల్ స్కోర్స్‌లో పరిగణనలోకి తీసుకుంటారు. కాబట్టి బాగా చదవాలి.

**పరీక్షలు – కాలేజీలు**

- IPMAT– ఐఐఎం ఇండోర్, ఐఐఎం రాంచీ, ఐఐఎం అమృత్‌సర్, ఐఐఎం షిల్లాంగ్, ఐఐఎం సిర్మార్
- IPMAT– ఐఐఎం రోహతక్
- JIPMAT– ఐఐఎం బోధగయ, ఐఐఎం జమ్మూ
- CUET– సెంట్రల్ యూనివర్సిటీస్
- NPAT– నర్సీముంజి ఇన్‌స్టిట్యూట్
- SET– సింబయాసిస్

**మేనేజ్‌మెంట్ కోర్సుల్లో చేరాలంటే?**

- ఈ కెరీర్ సరిపడుతుందనుకుంటే మీరు రెండు మార్గాల్లో మేనేజ్‌మెంట్ కోర్సుల్లో చేరవచ్చు. ఒకటి ఇంజినీరింగ్ లేదా ఇతర డిగ్రీలతో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన తరువాత క్యాట్ (cat)/ జీమ్యాట్ (gmat) వంటి పరీక్షలు రాసి దేశంలో కాని, విదేశాల్లో కాని ఎంబీఏ పూర్తి చేయాలి. ముందునుంచే క్లారిటీ ఉంటే ఇంటర్ తరువాత బీబీఏ, బీఎంఎస్, బీఎస్‌సీ ఫైనాన్స్ వంటి కోర్సులు చేయవచ్చు. బీబీఏ ప్రోగ్రాం మూడు సంవత్సరాల కోర్స్. కానీ న్యూ ఎడ్యుకేషన్ పాలసీ వచ్చిన తరువాత బీబీఏ (ఆనర్స్) అని నాలుగు సంవత్సరాల కోర్స్‌ను కొన్ని కళాశాలలు అందిస్తున్నాయి. అలాగే 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం ఇన్ మేనేజ్‌మెంట్ (ఐపీఎం)లో చేరి బీబీఏ, ఎంబీఏ డిగ్రీ పొందవచ్చు.

**ఇంటర్‌లో ఏ సబ్జెక్టు తీసుకోవాలి?**

- తీసుకునే సబ్జెక్ట్స్ రాసే పరీక్షల ఎలిజిబిటీని దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవచ్చు. కొన్ని ప్రవేశ పరీక్షలు ఇంటర్‌లో ఏం తీసుకున్నా పరీక్ష రాయవచ్చు. కానీ కొన్నిటికి స్పెసిఫికేషన్స్ ఉంటాయి. ఉదాహరణకు ఐఐఎం అమృత్‌సర్‌లో ఐపీఎం చేయాలంటే మ్యాథమెటిక్స్ ఇంటర్‌లో చదివి ఉండాలని రూల్ పెట్టారు. అలాగే ఈ కోర్సుల్లో చేరిన తరువాత మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్ వంటివి సబ్జెక్టుల్లో ఉంటాయి. కాబట్టి ఇంటర్‌లో మ్యాథమెటిక్స్ నాలెడ్జ్‌తో తరువాత సులభమవుతుందని కొందరు విద్యార్థులు అభిప్రాయపడుతున్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని ఇంటర్‌లో మ్యాథమెటిక్స్, కామర్స్ కోర్సులు తీసుకుంటే ఉపయోగపడుతుందని నిపుణుల అభిప్రాయం.

Sirisha Reddy
Director - Academics
Gyanville Academy
+91 73866 60269
www.gyanville.in
IITJEE | CLAT | IIM IPM



## Scholarship




**Sage IT Scholarship India 2025**

**Description:** Sage IT Scholarship India 2025 is offered by Sage IT (a privately held global organisation) to graduate and postgraduate students. Indian students between 17 to 30 years old can participate in an article-writing contest and win a one-time prize of Rs.50,000.

**Eligibility:** This is open for citizens/legal residents of India between 17 to 30 years old. Participants must be a regular/part-time college student in a recognised institution in India.

**Prizes & Rewards:** Rs.50,000 (one-time).

**Last Date to Apply:** 25-05-2025

**Application mode:** Online applications only

**Short Url:** www.b4s.in/namasthe/SGIT2

**QR Code:** https://d2w7l1p59qkl0r. cloudfront.net/static/images/scho-media/sage-it-scholarship-india-20251745222742.png